కథానిక

# ఎంత చదువుకుంటేనేం....

"పాప"

రంగి చంటివాడికి పాలిస్తూ నీరసించిన నేత్రాలతో శూన్యంలోకి చూస్తూ వుంది. ప్రొద్దుటినుండి కరణంగారింట్లో పనితో తీరిక లేదు పాపం! కరణంగారి పెద్దబాబు చెన్న పట్టణంనుండి ఆ రోజు రాత్రిబండికి వస్తున్నారు, పెద్ద చదువులు చదివి బురదకాళ్లతో, అగాధ కూపంలో అణగారిపోవనున్న కాంతి విహీన జ్యోతుల్లా గుంజుకపోయిన గుంట కళ్లతో, నకనకలాడే పొట్టతో గుడిసెకు చేరుకున్నాడు కోటడు. రంగి కాళ్లుచేతులు కడుక్కోడానికి నీళ్ళిచ్చింది. కరణంగా రింట్లో యిచ్చిన అన్నం తిన్నారు యిద్దరూ!

పగలంతా అంత శ్రమించినా రంగి ప్రేమ పూరిత వుపచారాల్లో కోటడు కష్టాన్ని మరచి కునికిపాట్లు పడుతున్నాడు. "రంగీ! యింకా నిదరబోలేదా? యియాళ కరణంగో రింట్లో యేందే గలభాగా వుందది నే నొచ్చేప్పుడు? నీకు తీరిక లేనంత పనుండట్టుందది!" అన్నాడు కోటడు. "కరణంగోరి పెద్దబాబు పట్నాన్నుంచి వస్తారంట రాత్తిరికి, పలారాలు అయ్యి చేస్తుండారు" అంది రంగి

చుక్కల చీర సింగారించిన అంబరమ్మ ఆశ్రయంలో ఆశ్రమ జీవులు నిశ్చింతంగా నిద్రించాయి.'కొక్కొరొకో'అనికుక్కుటరాజు కులాసాగా కులుకుతూ కూస్తున్నాడు నడి కుప్పమీద "అమ్మయ్యో! ఎండ బడ్డది. జానికమ్మ గోరు కూక లేస్తావుంటారు. పోతా. వుట్టిమీద సద్ది కూడు బెట్టినా" అంటూ కరణంగా రింటి ముఖం పట్టింది, అన్నం గిన్నెలు గలగల లాడించుకుంటూ.

కరణంగారి యిల్లంతా హడావిడిగా, కొత్త పిక్చరు రిలీజయిన నాటి సినిమా హాలులా కిట కిట లాడుతోంది.

చెన్నపట్నమంటే ఏ స్వర్గలోకమో, నాగ లోకమోనని భ్రమించే, అమాయిక పల్లె ప్రజలకు కుట్ర, కుతంత్రము, అవినీతి, నటన నాలుగు పడగలూ విప్పి నగరాల్లో నాట్యం మాడుతుంటాయని యేం తెలుసు?

సిగరెట్ తర్వాత సిగరెట్ పూర్తిగా కాల్చకుండానే యింకోదాన్ని ముట్టిస్తూ, ఎండా కాలంలో కూడా ఉక్కపోసి చస్తున్నా ఊలు ఫాంట్‌లు వేసుకుని, రంగురంగుల బొమ్మలూ, పువ్వుల జాకెట్లతో షేక్స్‌పియర్ రచనల్లోని హీరోల ననుసరించబోయి పప్పులో కాలువేసే మన కరణంగారి అబ్బాయిలాంటి నవనాగరికుణ్ణి అమాంతం చూసేసరికి ఆ పామరజనానికి తికమకలై యుండదూ మరి!

జానికమ్మ కంగారు పడిపోతూవుంది. "బాబుకు నీళ్ళు పెట్టారా? ఆ పళ్ళు తోముకునే వచ్చరంగూ బ్రష్ అక్కడ పెట్టినావా రంగీ! తువ్వాలిదిగో!" 'అని ఆవిడ తన కొడుక్కు సౌకర్యాలు కూర్చలేక సతమతమైపోతూంది. బాబు పట్నంనుంచి వచ్చాడాయె, ఏమి తింటాడో, ఏమి తినడో, అడిగితే ఏం కోప్పడతాడో, వాళ్ల 'అష్టల్లల్లో' ఏమి తినేవాడోనని తల్లి ప్రేమతో తలక్రిందులై పోతూవుంది జానికమ్మ. చాలా దూరం మూలాన్ని, బాబు ఆనర్స్‌కు వెళ్ళినప్పటినుండి సెలవుల్లో ఎక్స్‌కర్షన్స్‌కు వెళ్లడంతప్ప, యింటి విషయం మరచేపోయాడు. మద్రాసు నీళ్ళు వంటబట్టి, అసలు పల్లెకు రావడమే యిష్టపడేవాడుకాదు. పిక్చర్లు, బీచీ, ఫ్రండ్స్ యిక్కడ లేరుగా!

బాబు స్నానానికి లేచాడు, వచ్చిన పెద్దల్ని సాగనంపి. రంగి తలవంచుకుని నీళ్ళు తోడుతోంది. సాలలో పిల్లాడు ఏడుస్తున్నాడు. ఇంకా

పాత్రలు తోమాలి. సద్దన్న మయినా తినలేదు యింకా....

ఇంతలో బాబు స్నానంచేసి బయటి కొచ్చాడు. పాలిస్తున్న రంగిని చూస్తూ నిల్చుండి పోయాడు. అవురావురుమని పాలుత్రాగే పసి వాడి తల నిములుతూ కూర్చున్న రంగి విగ్ర హము బాబుకు చిత్రాల్లోని చివురుబోడిలా కనుపించింది.

తనకు కావలసినంతమంది అమ్మాయిలు ఫ్రండ్స్ వున్నారు. తను వాళ్లతో బీచికి, పిక్చ ర్లకు....ఒకటేమిటి కలగాపులగంగా అంతా కలిసే ఎక్కడికైనా వెళ్ళేవారు. కొందరు తనకు చాల సన్నిహితంగా వచ్చి తన ప్రేమ నర్థించారు కూడా! అదే స్వర్గమనుభవించి నంతగా మురిసిపోయాడు కూడా! కాని ఎందుకో పనిపిల్ల రంగి మనకచీకట్లో మిణుగురు పురు గులా హృద యాంధకారంలో మినుక్కు మినుక్కు మంటోంది.

''అలా తోటల్లోకి వెళ్లివద్దాం రారా'' అన్న నాన్నగారి పిలుపుతో బాబు వులిక్కిపడి, తేరు కుని నాన్న ననుసరించాడు...

రంగి పక్కవేస్తుంటే వెళ్ళి ప్రక్కన నుంచు న్నాడు బాబు. తనప్రేమ నెలా వ్యక్తంచేయాలో తెలియలేదు. బాధ పడిపోతున్నాడు మెల్లగా ''డార్లింగ్! నీ కెరదు కింత శ్రమ, నే వేసు కుంటాలే, గో గో'' అన్నాడు. రంగి తత్తర బిత్తరై పోయింది. ''ఇంగ్లీషు చదివినోరు, ఏం లోటుచేస్తినో'' అని హడలిపోయింది. బాబు నవ్వగానే, తనూ నవ్వి వెళ్ళిపోయింది.

బాబు స్నానానికి వచ్చాడు రంగిని అలాగే చూస్తున్నాడు....రంగి అర్థం చేసుకోలేకపోతూ వుంది.

''ఎందుకూ అంత షైగా ఫీల్ అవుతావ్'' అని బాబు నవ్వుతూ అంటే అదేమిటో అర్థంగాక రంగి నవ్వుకుంటూ బయటికొచ్చింది.

ఇంతలో కోటడు పొలంలోనే జ్వరం తగిలి మూలుగుతూ వచ్చాడు. ''ఏవయ్యా! అట్లా వుండావు'' అని బిక్కమొగం వేసిన రంగికి కోటడు విషయం చెప్పి జానికమ్మగారితో చెప్పి త్వరగా వచ్చి గంజి కాచిమ్మన్నాడు.

రంగి ఆదరా బాదరా యింటికి పరుగెత్తు తోంది, ఆత్రంగా. వేపచెట్టు దగ్గర ఎవరో ''రంగీ!'' అన్నట్లయింది. తిరిగి చూసింది, యింకెవరు? బాబు. ''పాపం కోటడికి జ్వరమా, యిదిగో యీ ౫ రూపాయలు వుంచుకొని వాడికి మందూ మాకు చూడు. ఇంకా కావలిస్తే అడుగు, మొహమాట పడకు, నేనేం పరాయివాణ్ణా!'' అన్నాడు బాబు. బాబు ఎంత దయామయుడో అని పొంగిపోయి కోటడికి కూడ చెప్పింది రంగి ఆవిషయం.

రంగి గంగరావిచెట్టుక్రింద రాళ్లపొయ్యిమీద జావ కాస్తూవుంది.బాబు రంగిని సమీపించాడు. కోటడి వివరాలడిగి చింత నటించాడు. రంగి కళ్ళల్లోకి చూశాడు. రంగి అర్థం కాని అమా యిక కళ్లతో కృతజ్ఞత వ్యక్తపరుస్తూ ఉక్కిరి బిక్కిరైపోతూంది.

దాహంవేసి కన్నెత్తి చూచాడు కోటడు. ఒక్కసారి జ్వరంలో మండుతున్నవాడి శరీరం వేగిపోయింది.

''ఇందుకేగామాల ఆయన డబ్బు లీయడం, యీ నంగనాసి తేవడం, యీడిపని, దీనిపని పట్టాలే బాగైనాక'' అని అనుకుంటూ రంగిని కేకేశాడు. కోటడి పిలుపుతో రంగి లోపల దూరింది కోటడి జీర్ణించిన హృదయ కుహ రంలో దావానలం నాలుకలు చాపడానికి సిద్ధంగావుంది.

మళ్ళీ మరు రోజు సాయంకాలం బాబు వచ్చాడు. కోటడి విషయం అడిగి తిన్నగా ప్రేమకలాపాల్లోకి దిగాడు ''రంగీ! నువ్వంటే నా కెంతో లైకింగ్ తెలుసా? నిన్నెంతగా లవ్ చేస్తున్నానో నాలుకతో చెప్పలేను.''

''బాబుగోరూ! మీ కూడు గుడ్డతో బతికే వాళ్లమని యింత నీచంగా చూస్తారా? కూటికి పేదోళ్ళమయినా మానానికి పేదలం గాం బాబయ్యా. పెద్దింటోరు మీకేంటి యీ పాడు బుద్ధులు, నన్నిడిసిపెట్టండి'' అని అతని పట్టు వదిలించుకోవాలని గుంజుకుంటూ వుంది.

"ఇలాంటి వేషాలు, నటనలు చాలా చూశా నులే" రంగి ఎవరైనా వింటే ఏంగొడవై పోతుందోనని చిన్నగా ఏడుస్తూ, బతిమాలుతూ "నేను డబ్బుకు కక్కుర్తిపడను, నాకొద్దు" అని నోట్లు వదిలేసి అతని పట్టు విడిపించుకోవాలని లాక్కుంటూంది....

కోటడికి స్పృహవచ్చింది. ఎక్కడో ఏడుపు వినిపిస్తూంది. బాగా చీకటి పడింది గుడిసెలో దీపమన్నా లేదు. చేతికఱ్ఱ వూతగా తీసుకుని మెల్లగా గుడిసె బయటికివచ్చాడు. మసక వెలుతుర్లో ఏడుస్తూ లాక్కుంటున్న రంగిని, బలవంతం చేస్తున్న బాబును చూశాడు. ఆవేశాన్ని ఆపలేకపోయాడు. అణగారిపోయిన క్రోధాగ్ని ఒక్కసారి విజృంభించింది. జ్వరంతో తిండిలేక ఎండిపోయిన ఆ శుష్కకాయంలో ఎక్కడినుండి లేచాయో సర్వశక్తులూ ఒక్కసారి ఎగిరి గంతేశాయి.

కోటడు ముందూ వెనుకా ఆలోచించలేదు. ఆవేశంలో వళ్లుమరచాడు. కళ్లు గిఱ్ఱున తిరిగి పోతున్నాయ్. వెనుకనే వెళ్ళి ఒక్కటే దెబ్బ చేతికఱ్ఱతోవేసి వెనక్కి పడిపోయాడు 'అమ్మో' అని గావుకేకేసి బాబు క్రిందపడ్డాడు. రంగి చైతన్యహీనంగా చెదిరిపోయి కొయ్యలా నిర్జీవంగా నిల్చిపోయింది ఏం జరుగుతున్నదీ తెలియడంలేదు

ఎంతకూ బాబు తిరిగిరాకపోయేసరికి దారి తప్పినాడేమోనని లాంతర్లు తీసుకుని కరణంగారి తలారి, తలమనిషి తోటవైపు వస్తున్నారు. పడివున్న బాబును, కోటణ్ణి, అలా కళ్లు, వళ్లు చెక్కిన శిలా ప్రతిమలా నిల్చిపోయిన రంగిని చూచి పరుగులో కరణంగారికి చెప్పేంతలో వూరువూరే పోగైపోయి వచ్చారు. బాబుకు స్పృహలేదు.

జానికమ్మ కంటికి మంటికి ఏకధారగా ఏడుస్తూంది ప్రక్కన కూర్చుని. "చీకటి పడి దారిన వస్తూంటే కోటడు జ్వరంలో త్రాగి గంతులేస్తూ నన్నుకొట్టాడు" అన్నాడు బాబు.

....కరణంగారు కేసు వ్రాశారు. పెద్దల సాక్ష్యంతో కోటడికి శిక్ష వేయించారు.

ఈ అనాధ జీవితంకంటే చావే మేలనిపించింది రంగికి రంగిలో అవమానం, ఆవేశం ఒక్కసారి తలఎత్తి ఆత్మహత్యకు ప్రోత్సహించాయి.

బావికి పరుగెత్తడానికి నడుం బిగించింది. పాలకోసం పిల్లాడు కెవ్వున కేకేశాడు. తిరిగి రంగి బిడ్డముఖం చూసింది. ఒక్క పరుగున వచ్చి పిల్లాణ్ణి గుండెలకు హత్తుకుంది.

"వొద్దు. చావను. ఏం, యిక్కడ యీరియిళ్ళల్లో బతకలేకపోతే యింత పెపంచం గొడ్డుపోయిందా, మనుసున్న మనుసు లుండరా? ఎక్కడికైనా యీ రాత్తిరే ఎల్లిపోయి ఈ పసి నిసువుకోసమన్నా బతకతాను, అణ్ణి కన్న దోసానికి" అనుకుంది. మానసికధైర్యమే మానవుడికి రక్ష!

★

---

(1-వ పేజీ తరువాయి)

వదలియుండును? ఇంతపరిహసించియు తుదకు ప్రవరు నుత్తమ బ్రాహ్మణునిగా, నిర్జితేంద్రియునిగా పోషించి యాతని సౌశీల్యమునకే పట్టాభిషేకముఁ గట్టనేల? ఇచట సూక్ష్మమిది. కావ్య శిల్పమున నితరాంశములవలె పాత్రపోషణము నతిజాగరూకతతో గావింపదగిన యంశము. పెద్దనవంటి గొప్పకవులే ఇట్టి శిల్పము నపారము ముట్టిన దిట్టలు. శృంగార శాంత సంఘర్షణ ఘట్టమున వరూధినీ ప్రవర పాత్రల రసౌచితిని పాటించి చిత్రించవలయును అందుచే నాయా పాత్రోచిత భావావిష్కరణ మొనర్చినాడు కవి. అంతేగాని పెద్దనకు శ్రోత్రియద్వేషము లేదు; మతోద్రేకమంతకుముందే లేదు

పైనుల్లేఖించిన విధముగా పెద్దన రాయల ప్రియ మిత్రుడై, అమాత్యుడై, కవియై, పెద్దిరాజై, సేనానియై, మహాదాతయై వెలసిన ఉదాత్త పురుషుడు. అల్లసాని పెద్దన వ్యక్తిత్వము బహుముఖమైనది. కాని మనుచరిత్ర కావ్యదర్పణమున నతని యాత్మీయత నించుక గోచరించును.